19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల



# మార్కాపురం జిల్లా ఏర్పాటుతో వెలుగులు

## సీఎం చంద్రన్న ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపుదాం - కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి




మార్కాపురం, మేజర్‌న్యూస్: చంద్రన్న మార్కాపురం జిల్లా ఏర్పాటు ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా ప్రకటించడం పట్ల ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని 10, 11 వార్డుల్లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి దోసుకుందని విమర్శించారు. రాష్ట్రం దివాలా తీయడం తప్ప పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని ధ్వజమెత్తారు. అన్ని రంగాల్లో వెనుకబడిన మార్కాపురం డివిజన్‌ను తమ ప్రభుత్వం ప్రత్యేక జిల్లాగా ప్రకటించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్ కోసం పాదయాత్ర ద్వారా సాధించాన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో వెలుగొండ ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. ప్రాజెక్టును పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసి పచ్చి మోసం చేశారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు రెండో టన్నల్ రాకపోతే ఈ ప్రాంతం ఎండమావిగా మారు తుందని, అలుపెరగని పోరాటం చేసి ఆనాటి ప్రభుత్వం ద్వారా సాధించానని చెప్పారు. జిల్లా ఏర్పాటు ద్వారా మార్కాపురం జిల్లా సస్య శ్యామలం కానుందన్నారు. నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాల కోసం కృషి చేస్తున్నారని, ఈ ప్రాంతం వెనుకబడిందని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధికి పెద్దపీట వేశారని వెల్లడించారు. ఇందిరమ్మ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుంద న్నారు. ఒకప్పుడు లక్ష యాభై వేలు పలికిన ఇందిరమ్మ ఇల్లు నేడు

మిగతా 8లో





## వేగంగా రోడ్ల విస్తరణ పనులు

### కమిషనర్ వెంకటేశ్వరరావు వెల్లడి

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగర అభివృద్ధిలో భాగంగా నగరంలోని రోడ్ల విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నా యని నగరపాలకసంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రంగారాయుడు చెరువు చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఈపాటికే పార్క్ వైపు మెయిన్ గేట్ నుండి మంగమూరు రోడ్డు వైపు రోడ్డును విస్తరిస్తున్నామని తెలిపారు. ఆ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. తాజాగా రంగారాయుడు చెరువుకట్ట మెయిన్ గేటు వైపు నుండి ఉగ్గల గుంట చెరువు వైపు రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని పేర్కొన్నారు. రంగారాయుడు చెరువు చుట్టుపక్కల భవిష్యత్తులో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని విధాల రోడ్లను విస్తరిస్తున్నామని తెలిపారు. రోడ్ల విస్తరణ పనులకు నగర ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు. రోడ్లు విస్తరించిన చోట విద్యుత్ శాఖ సిబ్బంది సహకారంతో కరెంటు పోల్స్ షిఫ్టింగ్ పనులు కూడా చేపడుతున్నామని వివరించారు.

## డయల్ 1100 'మీ కోసం': కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'మీకోసం' కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచా రం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి "మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్" వెబ్సైట్ నందు వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 8న సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, వి జి ఆర్ ఎ స్ ) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్సఅప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.






ఒంగోలు నగరంలోని అంబేద్కర్ భవన్‌లో నౌకాదళ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్

నిర్యాణము



చిరంజీవి॥
శ్రీ నిఖిల్ వెంకట్ కౌశిక్ (నాని)
స్వర్గస్తులైన తేది
28-11-2025

అలసిన మనసులకు హాయి నీ నవ్వు,
సొలసిన స్నేహాలకి ఉత్తేజం నీ మాట
మంచికే మారు పేరు నీవు, స్నేహానికే అర్థం నీ స్నేహం,
నువ్వు మమ్మల్ని వదిలి తిరిగిరాని లోకాలకి వెళ్లినా
నీ రూపం, నీ నవ్వు మా హృదయాలలో
నిండి ఉండి మా కన్నీటిలో కనిపిస్తూనే ఉంటాయి

మా కుమారుడు
చిరంజీవి॥శ్రీ నిఖిల్ వెంకట్ కౌశిక్ (నాని)
తేది 28-11-2025 న శుక్రవారం స్వర్గస్తులైనారు
తేది 8-12-2025 అనగా సోమవారం పెద్దకర్మ
మా స్వగ్రహమందు నిర్వహించబడును.
కావున తామెల్లరు విచ్చేసి మా కుమారుని ఆత్మకు శాంతిని
చేకూర్చగలరని మనవి.

ఇట్లు : తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు
చెంగలశెట్టి అశోక్(జర్నలిస్ట్), మంగ
అడ్రస్ : బండ్లమిట్ట,ఒంగోలు


సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలం మూల్పూరు గ్రామానికి చెందిన వడ్డేశ్వరపు పాలకుమారి మరియు బోడపాడు గ్రామానికి చెందిన మోపర్తి జ్యోతి అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చేరారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం ఆర్ ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపం ల మూల్పూరు గ్రామంకు చెందిన వడ్డేశ్వరపు బా లకుమారి కి రూ 80,000 లు బోడపాడు గ్రామంకు చెందిన మోపర్తి జ్యోతి కి రూ 50,000 లు మొత్తం రూ 1,30,000 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి రూపం లో మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు ఆనందబాబు ఆదివారం అందించారు.



## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని 2వ వార్డుకు చెందిన ముకూరి రత్నం కుమార్, అలేఖ్య దంపతుల కుమార్తె బారసాల వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.చిన్నారిని ఎత్తుకుని, ఆశీర్వదించి, దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో కూటమి నాయకులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ఆశీస్సులతో ఈ కార్యక్రమం వైభవంగా సాగింది.



## మెగా జాబ్‌మేళా పాంప్లెట్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (APSSDC) మరియు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 12వ తారీఖున చీరాలలోని NRPM హైస్కూల్ నందు మెగా జాబ్ మేళా జరగనుంది.ఈ జాబ్ మేళాకు సంబంధించిన పాంప్లెట్‌ను ఆదివారం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిరుద్యోగ యువత ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ అర్హతలకు తగ్గ ఉద్యోగాలు పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులు, కూటమి నాయకులు, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## 9న విద్యుత్తు వినియోగదారులకు అవగాహన - ఈఈ శ్రీనివాసులు

దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శిలో ఈ నెల 9న విద్యుత్తు వినియోగదారులకు అవగాహన సమావేశం విద్యుత్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాసులు తెలిపారు. ఏపీ సీపీడీసీఎల్ విజయవాడ ఆధ్వర్యంలో స్థానిక పిటిఎస్ కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈఈ తెలిపారు. ఈ కార్యక్రమం 10:30 నుండి 1:30 వరకు జరుగుతుందని ఈ కార్యక్రమంలో సిజిఆర్‌ఎఫ్ చైర్మన్ జస్టిస్ విక్టర్ ఇమ్మానుయేల్, ఫోరం సభ్యులు ఎస్‌ఈ కట్టా వెంకటేశ్వర్లు పాల్గొంటారని ఆయన తెలిపారు. డివిజన్లోని దర్శి డివిజన్లోని విద్యుత్ వినియోగదారులు తమకు ఏమైనా సమస్యలు ఉంటే రాతపూర్వకంగా తెలియజేయాలని ఆయన కోరారు.

# అట్టహాసంగా ఎరిక్షన్‌బాబు పుట్టినరోజు వేడుకలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి పార్టీ కార్యాలయం సందడితో మార్మోగింది. కార్యకర్తలు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఎరీక్షన్ బాబుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పోట్ల గోవిందు, మండల నాయకులు ఎరిక్షన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఎరీక్షన్ బాబు చూపిస్తున్న కృషి, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న అనంత శ్రమ ప్రశంసనీయం అని







పేర్కొన్నారు. ప్రజలకు చేరువగా ఉండే నాయకుడిగాను, పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించే వ్యక్తిగా ఎరీక్షన్ బాబు నిలుస్తున్నారని వారు అభిప్రాయపడ్డారు.ఈ వేడుకలకు హాజరైన కార్యకర్తలు పూలదండలు,శుభాకాంక్షలు తెలుపుతూ నోటు బుక్స్ అందజేసారు. కార్యాలయం అంతా పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఎరీక్షన్ బాబు ఆప్యాయంగా పలకరించి మాట్లాడటంతో అభిమానులతో పార్టీ కార్యాలయం మొత్తం హర్షోద్వేగాలతో కిక్కిరిసిపోయింది.మండల నాయకులు శనగ నారాయణ రెడ్డి, పయ్యావుల ప్రసాద్, బోగోలు వెంకట సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య, గజ్వల్లీ భాస్కరరావు, మేడికొండ అనిల్, మేడికొండ రాధాక్రిష్ణ నాయకులు సోమేపల్లి వెంకట సుబ్బారావు, డి.బ్రహ్మయ్యతో పాటు పలువురు కూటమి నేతలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ కేంద్రమంత్రి పులి వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయం

కనిగిరి, మేజర్‌న్యూస్: మాజీ కేంద్ర మంత్రి వర్యులు స్వర్గీయ పులి వెంకట రెడ్డి 26వ వర్దంతి సందర్భముగా స్థానిక పులి వెంకట రెడ్డి పార్క్‌లోని ఆయన విగ్రహానికి కుటుంబ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పులి వెంకట రెడ్డి 1959-1962 వరకు వెలిగండ్ల సమితి ప్రెసిడెంట్‌గా, 1962-1967 వరకు ఉదయగిరి ఎమ్మెల్యే గా, 1967-1971 వరకు కనిగిరి ఎమ్మెల్యే ,1971-1977 వరకు కావలి ఎంపీగా, 1977-1980, 1980-1984 వరకు ఒంగోలు ఎంపీగా మరియు కేంద్రకార్మిక శాక మంత్రి గా విశేష సేవలు అందిచారని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పులి లక్ష్మీ,పులి శాంతి (మున్సిపల్ వైస్ చైర్మన్)ఎస్‌వి గోవర్ధన్ రెడ్డి, వైఎస్సార్ సిపి కనిగిరి మున్సిపల్ విభాగం అధ్యక్షులు, పులి నాగేంద్ర, షేక్ పాచ్చు, షేక్ సందాని, భారత్ గ్యాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన డిపిఓ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సంతనూతలపాడులో ఆదివారం జరుగుతున్న శానిటేషన్ పనులను జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు పరిశీలించారు. శానిటేషన్ పట్ల పంచాయతీ కార్మికులకు డిపిఓ.వెంకటేశ్వరావు పలు సూచనలు ఇచ్చారు. తడి చెత్త పొడి చెత్తను వేరు వేరు చేసి ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రంలో



కంపోస్టు ఎరువు తయారుకు నడుము బిగించాలని డిపిఓ. కోరారు. ప్రతి ఒక్కరూ తమ తమ గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆరోగ్య సంరక్షణ లభించునని డిపిఓ వెంకటేశ్వరావు పేర్కొన్నారు. ముమ్మరంగా శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సైడ్ కాలంలో మురుగునీరు నిల్వ లేకుండా ప్రత్యేక చర్యలు గైకొనాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని తద్వారా ఆరోగ్య సంరక్షణ కలుగునని డిపిఓ వెంకటేశ్వరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతనూతల పాడు పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దయానంద ఆశ్రమానికి ఆర్యవైశ్య మహిళా సంఘం వితరణ




అద్దంకి , మేజర్‌న్యూస్: గోశాల షెడ్ నిర్మాణానికి విరాళం అందజేత. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో స్థానిక హరి హర గోశాల షెడ్ సింగరకొండ వద్ద నిర్మించుటకు చిలకల సాంబశివరావు పదివేల రూపాయలు గోశాల సుబ్బారావుకి ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ బాచిన శివధర పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ముక్కోటి దేవతలు గో శరీరంలోనిక్షిప్తమై ఉంటారని, అందువలన గోవుకు ప్రదక్షిణ చేస్తే, ముక్కోటి దేవతలకు ప్రదక్షిణ చేసినట్లే అని అన్నారు. గోవు పాలు, మూత్రము, పేడ అన్నీ కూడా ఆయుర్వేద మందులలో వాడుతున్నారని, అంతేకాక గోవు హిందువులకు ఆరాధ్య దైవము అయినందువలన గోవులను సంరక్షించుకో వాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రతి ఒక్కరు దీని కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు ఊటుకూరు రామకోటేశ్వరరావు, పువ్వాడ రామకోటేశ్వర రావు, ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం పాల కమండలి చైర్మన్ చుండూరి మురళీ సుధాకర రావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, సంకా సుబ్రహ్మ ణ్యం ( బాబు), మహమ్మద్ రఫీ, పి ఎల్ వి నర సింహారావు, నాగయ్య, చిలకల సాంబశివ రావు, పిఎఎస్ కోటేశ్వరరావు , సెక్రటరీ అల హరి హరిప్రసాద్, తమ్మన శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోనికలు జువ్వల పాడులో పాడుభాగంగా 10వతరగతివిద్యార్థులు అందరూ కూడా ఉత్తీర్ణులు అయ్యేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100రోజుల యాక్షన్ ప్లాన్ అమలు జరుగుతున్నా విధానమును మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీ అచ్యుత సుబ్బారావు, కస్తూరిబా గాంధీబాలిక విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలుజువ్వలపాడును సందర్శించారు. ఈ సందర్శనలో పిల్లలందరూ కూడా సోషల్ సబ్జెక్టు స్టడీ క్లాసు జరుగుతున్నది. పిల్లలందరికీ కూడా మధ్యాహ్న భోజనము ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు చక్కగా సబ్జెక్టు టీచర్లు ఆ స్టడీ అవర్స్ నిర్వహించడం జరిగినది. ఏ రోజుకు ఆ రోజు పరీక్షలు కూడా నిర్వహించి వచ్చిన మార్కులను లీప్ యాప్‌లో అప్లోడ్ చేయడం జరుగుతున్నది. స్టడీ అవర్స్ మీద సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.



## శివునికి అభిషేకం చేసిన మాధవ ప్రసాద్

పామూరు, మేజర్‌న్యూస్: ఉమామహేశ్వర శివాలయంలో అర్ధ నక్షత్రం పూజా కార్యక్రమాన్ని అభిషేకంతో నారాయణస్వామి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో గుర్రప్ప గుడిలో వెలసి ఉన్న ఉమామహేశ్వర శివాలయంలో వేదఘోష, నాదస్వర ధ్వనుల మధ్య పాలాభిషేకం నిర్వహించిన మాధవ ప్రసాద్ భక్తుల్లో భక్తి భావాన్ని రేకెత్తించారు. పూజారి నారాయణమూర్తి ఆధ్వర్యంలో శివునికి, నందీశ్వరునికి మహామంగళ అభిషేకాలు, అర్చనలు సంప్రదాయ పద్ధతిలో సాగింది. దేవాలయ సేవల విషయంలో నిలకడగా ముందుండే నాయకుడిగా మాధవ ప్రసాద్ పాత్రను గ్రామస్థులు ప్రశంసించారు. గ్రామ ప్రజల సంక్షేమం, సుభిక్షం కోసం శివాల ముందు హృదయపూర్వక ప్రార్థన చేసిన పాములపాటి మాధవ ప్రసాద్ భక్తి దృశ్యం ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మికతతో నిండిపోయేలా చేసింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# శ్రీరామ్ ఉచిత వైద్యసేవలు స్ఫూర్తిదాయకం

## భాగ్యనగర్ పార్కులో వైద్య శిబిరానికి విశేష స్పందన



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటిల్ ఉచిత వైద్య సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. ప్రతి నెల మొదటి ఆదివారం వాకర్స్ ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఈ ఆదివారం ఉదయం ఒంగోలు భాగ్యనగర్ 2వ లైన్ పార్కులో శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 150మంది పేషెంట్లు పాల్గొని ఉచితంగా బిపి, షుగర్, థైరాయిడ్, ఈసీజీ, హెచ్.బి, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, పాదాల నరాల స్పర్శ పరీక్ష, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్షలు లాంటి సుమారు నాలుగువేల రూపాయల విలువగల పరీక్షలు ఉచితంగా పొందారు. స్థానిక నివాసి ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రాచగర్ల వెంకట్‌లు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో భాగ్యనగర్ కాలనీ వాకర్స్, ప్రజలు పాల్గొని తమ ఆరోగ్య సంరక్షణ గురించి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో స్థానిక కార్పొరేటర్ శ్రీనివాస్, పార్క్ వ్యవస్థాపకులు ఆళ్ల వెంకటేశ్వర్లు, నాగులుప్పలపాడు ఎంపీడీఓ మాజీ మెప్మా పీడీ రవి కుమార్, ట్రెజరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాజా రాజ్ కుమార్, పార్క్ సెక్రటరీ బాబ్జీ, ఇండ్ల రామయ్యలతో పాటు తదితరులు పాల్గొని శ్రీరామ్ హాస్పటల్ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం అందిస్తున్న సేవలను కొనియాడారు.

# రెండో రోజు ఉత్సాహంగా 'నెక్స్ట్ జెన్ బాలోత్సవ్'

## అబ్బుర పరిచిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు






ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పరిధిలోని కొప్పోలు సమీపంలో ఉన్న నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో రెండోరోజు నెక్స్ట్ జెన్ బాలోత్సవం అందరిని అలరించాయి. ఎంతో ఉత్సాహంగా బాలోత్సవ్ కొనసాగుతున్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరిని అబ్బుర పరుస్తున్నాయి. 90కి పైగా విద్యా సంస్థల నుండి వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన సుమారు 1100మంది విద్యార్థులు పాల్గొంటున్న బృహత్ కార్యక్రమము ప్రముఖ సంగీత విద్వాంసులు, గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డ్ గ్రహీత అయిన డా. గజల్ శ్రీనివాస్ ప్రారంభిం చారు. ఇందులో మొత్తం 27అంశాలలో 64పోటీలు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో నిర్వహించ బడ్డాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులతో స్కూల్లో చక్కని పండుగ వాతావరణం నెలకొన్నది. పాల్గొన్న ప్రతి విద్యార్థికీ కూడా పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడింది. ప్రథమస్థానం, ద్వితీయ స్థానం, తృతీయ స్థానం విజేతలు అయిన వారందరికీ ఈ నెల పద్నాల్గవ తేదీ నిర్వహించబోయే నెక్స్ట్ జెన్ కార్నివాల్‌లో ప్రముఖులచే బహుమతి ప్రదానం చేయబడుతుంది అని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమములో స్కూల్ యాజమాన్య ప్రతి నిధులయిన డా. కె.మురళీధర్‌రెడ్డి, కే.శ్రీకాంత్ బాబు, అరవింద, శ్రీవిద్య, ప్రిన్సిపాల్ డా.ఆర్.ఎల్. వి.రమేష్‌తో పాటు వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెత్తా చెదారాలు రోడ్లు మీద వేయకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రోడ్లమీద ఇక నుంచి చెత్తాచెదారాలు వేయకుండా చూడాల్సిన బాధ్యత కూడా పంచాయతీ కార్యదర్శులపై ఉందని డిప్యూటీ ఎంపీడీవో వి.కామేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మండలంలో రోడ్లమీదనే పేడ దిబ్బలు పశువులు కట్టి వేయడం చెత్తాచెదా రోడ్లమీద వేయటం దర్శనమిస్తున్నాయని దీని ద్వారా రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని డిప్యూటీ ఎంపీడీవో తెలిపారు. రోడ్లమీద ఇవి వేయడంతో తద్వారా దుర్వాసన వస్తున్నాయని తెలిపారు కానీ ఈ మండలంలో కే.బిట్రగుంట, వావిలేటిపాడు, దావగూడూరు గ్రామాల్లో ఎక్కువగా రోడ్లమీదనే దర్శనమిస్తున్నాయని పలుసాలు విషయంపై పంచాయతీకి చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు. ఈ రోడ్డు మార్గంలో వెళ్తూ డిపిఓ కంటికి రోడ్డు మీద పడి ఉండటం చెత్తాచెదారం చూసి ఈ విషయాన్ని డిప్యూటీ ఎంపీడీవోకు ఫోన్లో సంప్రదించడం జరిగింది అన్నారు. చెప్పిన పని చేయడం నేర్చుకోవాలని డిప్యూటీ ఎంపీడీ మరోసారి గుర్తు చేశారు. అలాగే ఇంటి పనులు స్కానర్ ద్వారా వసులు ప్రక్రియ చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు కూడా చేపట్టాలని మరోసారి గుర్తు చేశారు.

## మార్కాపురం జిల్లా చేయడం అభినందనీయం

పొదిలి, మేజర్‌న్యూస్:వెనుకపడ్డ ప్రాంతమైన మార్కాపురంను జిల్లా చేయడం అభినందనీయమని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. మార్కాపురంను జిల్లాగా ప్రకటించడం పట్ల ఆదివారం మండలంలోని మల్లవరం గ్రామంలో మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలు తమ మాటకు కట్టుబడి మార్కాపురంను జిల్లా చేశారన్నారు. దీంతో వెనుకబడ్డ మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఐఏఎస్, ఐపిఎస్‌లపై జగన్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి: ద్రావిడ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కించపరుస్తూ మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని ద్రావిడ దేశం కృష్ణారావు పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి బీసీ వర్గాలకు చెందిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను 'వాడు, వీడూ' అని అవమానకరంగా సంబోధించడం బిసి సామాజిక వర్గాన్ని తీవ్రంగా బాధించింది. బీసీ కుటుంబంలో జన్మించి ఐఏఎస్ అధికారిగా ఉత్తీర్ణులై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక రంగాలలో సేవలు అందించిన పి. కృష్ణయ్య బీసీ వర్గాలకు గర్వకారణం. వారి సర్వీసులో చిన్న మచ్చ కూడా లేని అధికారిగా తన సేవలు అందించారు. అలాంటి అధికారిని మాజీ ముఖ్యమంత్రి జగన్ కేవలంగా వాడు, వీడు అని సంబోధించడాన్ని ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ వర్గాలు ఖండిస్తూ ఉన్నాయి. వెంటనే కృష్ణయ్య, గోపీనాథ్ జెట్టి పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. లేకపోతే రాజకీయంగా మీ ఆధిపత్య అహంకార పార్టీల పతనానికి దారి తీస్తుందనేది గమనించాలని ద్రావిడ దేశం అధ్యక్షులు వి.కృష్ణారావు హెచ్చరించారు.

## గ్రామాలకు ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జలసురక్ష వేడుక సందర్భంగా గ్రామాల్లో ఉన్న ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని జాన్‌పాల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని వావిలేటిపాడు, చిలుకూరుపాడు, రెడ్డిపాలెం, సత్తుకుపాడు గ్రామాలలో రక్షిత మంచినీటి ట్యాంకులను పరిశీలించారు. ఈ ట్యాంక్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ట్యాంక్‌ను శుభ్రపరచి క్లోరినేషన్ తప్పని సరిగా చేయించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి కిషోర్ పాల్గొన్నారు.




## శ్రీషిర్డీ సాయి మహాసమాధి పుస్తకావిష్కరణ



కనిగిరి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి స్వగృహం నందు గురు మాతాజీ ఆధ్వర్యంలో ఆదివారం పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా జరిగింది జరిగింది. ముక్కు కాశిరెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు, హొమము నిర్వహించారు. బాబా పారాయణం చేసిన ప్రతిభక్తులు హొమం ద్రవ్యాలను సమర్పించారు. ఈకార్యక్రమం అనంతరం హైదరాబాద్ వాస్తవ్యులు విజయ కిషోర్ రచింపబడిన సద్గురు సాయి సేవా సమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, ముచ్చర్ల ధర్మారావుచే ప్రచురించిన శ్రీ సాయి మహాసమాధి అను పుస్తకమును గురు విశుద్ధానంద భారతి మాతచే పుస్తకావిష్కరణ కావించారు. కార్యక్రమంలో శ్రీ శుద్ధ చైతన్యానంద స్వామి, మాజీ మంత్రి మానుగుంట మహీదర్ రెడ్డి, కేటీఆర్, సత్యాలు, జడ్పిటీసీ మడతల కస్తూరి రెడ్డి, గాయం బలరాం రెడ్డి దంపతులు, సింగరాజు మాల కొండేశ్వరరావు, నాగేశ్వర్ రెడ్డి, అంకయ్య స్వామి, బ్రహ్మయ్య స్వామి పాల్గొన్నారు. అనంతరం మాతాజీ సత్సంగ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు మాతాజీ తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనము చేశారు.

## బిట్రగుంట సచివాలయాన్ని సందర్శించిన జిఎస్‌డబ్ల్యూఎస్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో ఉన్న సచివాలయం కార్యాలయం జిఎస్డబ్ల్యూఎస్ పి.సుబ్బారావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ సమయం పాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రజలకు ఇబ్బందికి కలిగించకుండా విధులు చేపట్టాలన్నారు. కేటాయించిన సమయం వరకు విధులు చేపట్టాలని బయోమెట్రిక్ వేసి వెళ్లిపోకూడదని అటువంటి మళ్లీ పునరావతం అయితే చర్యలు కూడా కఠినంగా ఉంటాయని ఆయన సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత కూడా సచివాల సిబ్బందిపై ఉందన్నారు సచివాలయ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలిగించే విధముగా ఎదురు చేపట్టాలన్నారు కార్యాలయం వచ్చిన ప్రజలకు విసుగు పడకుండా వాళ్ల సమస్యలు అర్థమై రీతిలో పరిష్కారాలకు మార్గం చేపట్టాలన్నారు. సెలవు కావాల్సిన వారు ముందుగానే తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షఫీ, డిజిటల్ ఆపరేటర్ మోహన్ రావు, ఏఎన్ఎం, మహిళా పోలీస్, అగ్రికల్చర్ సర్వేలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరులోని అంబేద్కర్ నగర్‌లో ఆదివారం గ్రామ వైకాపా ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా అంబేద్కర్ నగర్ వాసులు నుండి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బీనీడి ఉదయ్ కుమార్, పుట్ట వెంకట్రావు, దుగ్గిరాల పేర్రాజు, తన్నీరు చిన వీరనారాయణ, దేవరపల్లి మురళీకృష్ణ, గొల్లపూడి సునీత, కొమ్ము ప్రభుదాసు, పమిడి హరికృష్ణ, మెడిసిల మాధవరావు, క్రాంతి కుమార్, పలువురు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ

దర్శి, మేజర్‌న్యూస్: శ్రీ లక్ష్మీ అమ్మవారికి భక్తులు విశేషఅలంకారం చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో భక్తులు అలంకరింపజేశారు. దేవాలయంగర్భ గుడితో పాటు ప్రాంగణమంతా వివిధ రకాల పూలతో అలంకరింపజేశారు. దర్శికు చెందిన అమ్మవారి భక్తుడు కోట హరీష్ ప్రతి ఆదివారం అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరింప చేస్తుంటాడు. అమ్మవారు తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి భారీ విరాళాన్ని హరీష్ అందజేశారు అదేవిధంగా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి 75 వేల రూపాయల వ్యయంతో వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. హరీష్ సేవలను ఆలయ సిబ్బందితోపాటు పలువురు భక్తులు అభినందించారు.




## నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

సూర్య ప్రతినిధి, బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ తో పాటుగా ప్రతి రెవెన్యూ డివిజన్ లో, మండల తహశీల్దార్ల కార్యాలయాలలో ను తహశీల్దార్లు, ఎంపీ డి ఓ లు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని,Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని, పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.






# ఘనంగా ఎరిక్షన్‌బాబు జన్మదిన వేడుకలు





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకి పెద్దారవీడు బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి స్వామి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు శాలువా పూలమాల, బొకేతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**షిరిడి సాయిబాబా దేవాలయంలో పూజలు**

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్దటీడీపీ ఇన్ చార్జి గూడూరి. ఎరిక్షన్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ముందుగాఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల చేసిన నివాళులర్పించారు.తెలుగుదేశం నాయకులు. అనంతరంటీడీపీ నాయకులు సమక్షంలో భారీకేక్ కట్ చేసి అందరికీ పట్టి పెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్లు పంపిణీ చేశారు.అన్ని గ్రామాల నుంచి నాయకు లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, ఎస్కే మాబు, తెలుగుదేశం మాజీ



మండల పార్టీ అధ్యక్షులు ఏరువా మల్లికార్జున్రెడ్డి, జనసేన మండల పార్టీఅధ్యక్షులు కేతి వెంకట మోహన మురళి, సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, వల్లపునేని కాశయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, రావికింద సుబ్బరత్నం, దొడ్డ శేషాద్రి, చంటి, మాజీ జెడ్పిటిసి జంగిలి పిచ్చయ్య, దేసు నాగేంద్రబాబు, తంగిరాల చెన్నారెడ్డి, బోళ్ల బాలకృష్ణారెడ్డి, రామ్‌శెట్టి కిష్టయ్య, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, కటికల దానం, కటికల శీను, ఎలకపాటి బాబు, గుర్రాల ప్రసాదు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**యడవల్లి గ్రామంలో...**

దోర్నాల మండలంలోని యడవల్లి గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు జన్మదినం సందర్భంగా ప్రభుత్వ స్కూల్ విద్యార్థి, విద్యార్థినిలకు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు. పరీక్ష అటలు. కాంపౌండ్ బాక్సులు, దోర్నాల మండల మాజీ అధ్యక్షులు ఏరువా మల్లికార్జునరెడ్డి. విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలన్నారు. నలుమూల మార్పులు తీసుకొని వచ్చి నాణ్యమైన విద్యను అందించడంలో యువతకు ఉపాధి కల్పించడం ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు గూడూరి ఎరిక్షన్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# బాల్యం ఎంతో విలువైనది






రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థికి పాఠశాల విద్యా భ్యాసం మంచి చదువుకు పునాది అని ఉపాధ్యాయులు అన్నారు. స్థానిక శ్రీ భగవాన్ సత్య సాయి హై స్కూల్ పూర్వ విద్యార్థులు 1979 – 80 పదో తరగతి విద్యా ర్థులు ఇప్పటికి 45 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయు లను పూలమాలలు దృశ్యాలు వాళ్లతో ఘనంగా సన్మాన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, సాయినాథ్, వెంకట్రావు వెంకట్రావు, సుబ్బారావు, కృష్ణకుమారి, రాజ్యలక్ష్మి, వసుధర, లక్ష్మీ కుమారి, సీతారామయ్య, సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎస్ఎస్సి వి ప్రసాద్, చల్లా శ్రీనివాస్, బేబీ సతీష్, ఎండి గౌస్, ఎస్ పి ఎల్ అనురాధ, మహేష్, మాజేటి ప్రభాకర్, షేక్ ఖలీల్, ఎడ్లపాటి శ్రీధర్, ఎస్ పద్మజ, భవాని, రంగనాథ్, పవన్ పాల్గొన్నారు.



## రోటరీ యువజన వారోత్సవాలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల రోటరీ క్లబ్ మరియు ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 8 రోజుల యువజన వారోత్సవాలు ఆదివారం రోటరీ కమ్యూనిటీ హాలులో ఘనంగా ప్రారంభమయ్యాయి. వలివేట ి మురళీకృష్ణ సారధ్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలను ముఖ్య అతిథిగా పాల్గొని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ నాగభైరు శ్రీనివాసరావు ప్రారంభించారు.అసిస్టెంట్ గవర్నర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఇటువంటి 8 రోజుల కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ఇది అరుదైన విషయమని కొనియాడారు. చెస్ పోటీలతో ఉత్సవాలు మొదలయ్యాయి, సాయంత్రం 'డ్యాన్స్ బేబి డ్యాన్స్' కార్యక్రమంతో ముగిసింది.చెస్ పోటీల్లో సీనియర్స్ 38 మంది, జూనియర్స్ 36 మంది సహా మొత్తం 74 మంది విద్యార్థులు పాల్గొన్నారు. డా.విజయకుమార్, బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు, శంకరరెడ్డి, చుక్కా శ్రీనివాసరావు ఆర్గనైజర్లుగా వ్యవహరించారు. క్లబ్ సభ్యు లు జాలాది కృష్ణమూర్తి, తిరు మలశెట్టి లక్ష్మీ ప్రతాప్, పోలుదాసు రామకృష్ణ, గుర్రం రాఘవరావు, డా.బాబూ రావు, డి.వి.సురేష్, శివ రంగనా యకులు, రామారావు, శివాంజనేయప్రసాద్, సుభాషిణి, భానుకుమారి, రమాదేవి, సౌభాగ్యలక్ష్మితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిఐ సుబ్బారావు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు నిర్మూలనపై 2కే రన్

చీరాల మేజర్‌న్యూస్: చీరాల ఒకటవ పట్టణ సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల గౌరవం, మరియు రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో 2 కిలోమీటర్ల రన్ ఫర్ చీరాల కార్యక్రమం ఆదివారం జరిగింది.చీరాల గడియార స్తంభం వద్ద నుండి ప్రారంభమైన ఈ పరుగు పందెంలో సీఐ సుబ్బారావుతోపాటు, పోలీస్ సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలు, డీఎస్పీ ఎండీ



మొయిన్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఐ సుబ్బారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి నష్టాలపై విద్యార్థులు, యువత తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలని కోరారు. మహిళల గౌరవాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.ఇలాంటి సామాజిక అంశాలపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావడానికి ప్రతి నెలా మొదటి వారంలో పోలీస్ శాఖ తరఫున ఈ 'రన్ ఫర్ చీరాల' కార్యక్రమాన్ని కొనసాగిస్తామని సీఐ సుబ్బారావు వెల్లడించారు.

# కొరిశపాడులో ఘనంగా శ్రీ గాయత్రీదేవి మహాయజ్ఞం

## పూజలు నిర్వహించిన క్రైమ్ బ్రాంచ్ ఏసిపి కిరణ్‌కుమార్ - పూజలు నిర్వహించిన వేలాదిమంది భక్తులు



కొరిశపాడు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం కొరిసపాడు లో వేంచేసియున్న శ్రీ పంచముఖ గాయత్రి అమ్మవారి పీఠం నందు 41 వ కుండలియ 31వ శ్రీ గాయత్రి యజ్ఞ మహోత్సవం వాస్తు సిద్ధాంతి బ్రహ్మశ్రీ అయినాల నాగేశ్వరరావు జయశ్రీ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వందలాదిమంది భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని గాయత్రి అమ్మ వారి యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదమంత్రాలతో పరిసర ప్రాంతమంతా గాయత్రి మంత్రంతో మారు మోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ క్రైమ్ బ్రాంచ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం కిరణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి యజ్ఞం మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ అయినాల నాగేశ్వరరావు సిద్ధాంతి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో భారీగా జరుగుతున్న శ్రీ పంచముఖ గాయత్రి అమ్మవారి యజ్ఞం మహోత్సవంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అన్నారు. అయినాల నాగేశ్వరరావు సేవలను కొనియాడారు. అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అభిలాషించారు. ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు అందరినీ అభినందించారు. అనంతరం కిరణ్ కుమార్‌ను జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులను అయినాల నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ యువజన సంఘ అధ్యక్షులు సుతారం వాసు, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి మనగంటి నరసింహాచారి, అద్దంకి పట్టణ సంఘ అధ్యక్షుడు పామర్తి శ్రీనివాసరావు, సింగరకొండ సంఘ సత్రం అధ్యక్షులు దంతనాల కనక రత్నాచారి, విశ్వకర్మ సేవా ట్రస్ట్ అధ్యక్షులు తక్కెళ్ళ పాటి రామకృష్ణ, పంగులూరు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, పలువురు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## అమరావతిలో జనవరి 3 నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతినోట తెలుగుమాట అన్న నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రసారస్వత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాష బడి భాష మాత్రమేకాదని అమ్మఒడి భాషగా గుర్తించాలని, అధికార భాషగానే కాకుండా మమకార భాషగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క తెలుగువారు కృషిచేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన బ్రోచరను నెక్స్టజెన్ ఇంటర్నేషనల్ స్కూలులో ఆవిష్కరించారు. 2026 జనవరి 3, 4, 5 తేదీల్లో అమరావతిలోని శ్రీ సత్యాసాయి స్పిరిచ్యువల్ సొసైటీలో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహాసభలు ప్రారంభిస్తారని వీరితోపాటు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, భారత ఉపరాష్ట్రపతి, ఆరు రాష్ట్రాల గవర్నర్లు పాల్గొంటారన్నారు. దేశవిదేశాల నుంచి అనేకమంది తెలుగు వారు మహాసభల్లో పాల్గొంటున్నారని ప్రకాశంజిల్లా కవులు, రచయితలు, కళాకారులు, సాహిత్య అభిమానులు మూడు రోజులు జరిగే కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రకాశంజిల్లా రచయితలసంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, నెక్స్టజెన్ స్కూలు డైరక్టర్లు మురళీధర్‌రెడ్డి, శ్రీకాంత్, అరవింద, శ్రీవిద్య, ప్రిన్సిపాల్ రమేష్ కృష్ణ పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో రైతుల సమస్యలపై అధ్యయనం

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్ర పురంలోని పిఆర్ఎ పద్ధతితో విద్యార్థులు గ్రామంలో పిఆర్ఎ పాల్గొనే గ్రామీణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ వ్యవసాయ పని పరిచయం కార్యక్రమంలో భాగం ఈ కార్యక్రమంలో కె.దినేష్, జె.దుర్గాప్రసాద్, బి.చైతన్య, జి.దుర్గాబాబు, వెంకట్, ఏ.దత్తాత్రేయ, యస్.మణికంఠ విద్యార్థులు పాల్గొన్నారు. కెవివికె ఆధ్వర్యంలో రామచంద్రపురం గ్రామంలో రోజంతా వివిధ పిఆర్ఎ కార్యకలాపాలను నిర్వహించారు. సోషల్ మ్యాపింగ్, రిసోర్స్ మ్యాపింగ్, సీజనల్ క్యాలెండర్, ప్రాబ్లమ్ ర్యాంకింగ్ వంటి పిఆర్ఎ పద్ధతులను ఉపయోగించి గ్రామ వ్యవసాయ పరిస్థితులపై నిగూఢమైన సమాచారం సేకరించారు. కెవివికె అధికారులు మాట్లాడుతూ పిఆర్ఎ పద్ధతితో విద్యార్థులకు వాస్తవ పరిస్థితులపై ప్రాయోగిక అవగాహన ఏర్పడుతుంది. భవిష్యత్తులో రైతులకు మంచి సూచనలు ఇవ్వగలిగే సామర్థ్యం పెరుగుతుంది అని తెలిపారు.

# ఘనంగా గాండ్ల సంక్షేమ సంఘ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



పొదిలి, మేజర్‌న్యూస్: గాండ్ల సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆదివారం స్థానిక ఎన్ జి ఓ హోంలో పొదిలి యూనిట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిట్టెం శెట్టి వెంకట కృష్ణారావు, దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో జిల్లా సలహాదారులు తంగెళ్ళ నాగభూషణం , రాష్ట్ర సంఘ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసులు ,జిల్లా యూత్ కన్వీనర్ రోషన్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం పొదిలి యూనిట్ కు కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు ప్రధాన కార్యదర్శిగా దాసరి గురుస్వామి సహాధ్యక్షులుగా మాడిశెట్టి హారిక సహకార్య దర్శిగా చిట్టెం శెట్టి శ్రీనివాసులు కోశాధికారిగా బూదాటి వెంకట నిమ్మేశ్వరరావు ఎగ్జిక్యూటి మెంబర్‌లుగా దుడ్డు శంకర్రావు ముత్యాలపాటి రామారావు ఆళ్ల చెరువు విక్రమార్క్ చాకి రాల చంద్రకుమారి లను ఎన్నుకోవడంతో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ సలహాదారులు తంగేళ్ల నాగభూషణం మాట్లాడుతూ గాండ్ల కార్పొరేషన్ మరియు కమ్యూనిటీ బిల్డింగ్ సాధించాలని అది సాధించాలంటే గాండ్ల తెలికుల సామాజిక ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని సూచించారు అనంతరం ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గాండ్ల సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి వరికుంట్ల హనుమంతరావు, యూత్ కన్వీనర్ బోయిళ్ళ రోషన్ బాబు, చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, దుడ్డు హరి, గుంటిక కృష్ణ, ఫణిమాధవి, అనూష, వరికుంట్ల వెంకటేశ్వర్లు, భూదాటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో గుంటూరు రోడ్డులోని లారీలకుంటలో నివాసం ఉంటున్న బీహార్ వాసి షేక్ దిల్షాద్ అనారోగ్యం బారినపడి రిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు. రోజూ కూలికి వెళ్తే గాని పూట గడవని నిరుపేద దిల్షాద్ అనారోగ్యంతో రిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతూ ఉండడంతో ఇంట్లో గడవడం కూడా కష్టంగా ఉందని తెలుసుకున్న ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఎకనామికల్ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు స్పందించి దిల్షాద్ భార్య ఆయేషాకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను, దుప్పట్లు, బట్టలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు పఠాన్ హనీఫ్ ఖాన్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఎకనామికల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు నిరుపేదలకు నిస్వార్థంగా చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. రిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ కోలుకుంటున్న దిల్షాద్ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఎకనామికల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ వలి మాట్లాడుతూ లారీల కుంటలో నివాసం ఉంటున్న వలస కూలీ బీహార్ వాసి దిల్షాద్ అనారోగ్యం బారినపడటంతో కుటుంబ చాలా ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికుల ద్వారా తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ప్రత్యక్షంగా చూసి వారికి అవసరమైన నిత్యావసర వస్తువులను, బట్టలను సంఘ సభ్యుల సహకారంతో అందజేయడం జరిగిందన్నారు. దిల్షాద్ కోలుకునేంత వరకు దాతల సహకారంతో వారికి అవసరమైన సహాయం. సహకారం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఫారుక్, కార్యదర్శి అయూబ్, ఒంగోలు టౌన్ అధ్యక్షులు బాజీ, కోశాధికారి గౌస్ బాషా, మండల వైస్ ప్రెసిడెంట్ రఫీ, సొసైటీ దాత వహీద్, తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం అన్నదానశాలకు రూ.83.33 లక్షలు మంజూరు

## ఎమ్మెల్యే ఉగ్ర ఉత్తర్వుల కాపీ అందజేత



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ధ్యానమందిరం (అన్నదానశాల)నిర్మించుటకు ప్రభుత్వం 83.33 లక్షల రూపాయలు మంజూరు చేయగా అందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వుల కాపీని శనివారం ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజ నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణలకు అందజేశారు.అన్నదానశాల నిర్మాణానికి 1.25కోట్ల రూపాయలు అవసరంకాగా మ్యాచింగ్ కంట్రిబ్యూషన్ కింద దేవస్థానం తరపున 41.67లక్షల రూపాయలు జమచేయగా ప్రభుత్వం సిజిఎఫ్ నిధులు మిగతా 83.33 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు అందుకు సహకరించిన దేవాదాయశాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి దేవస్థానం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నట్లు ఇఓ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నదానశాల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని నాణ్యతగా ఉండాలని ఇఓకు సూచించారు.

## ఉల్లగల్లులో పర్యటించిన జిల్లా వైద్యశాఖాధికారి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉల్లగల్లు గ్రామంలో జిల్లా వైద్యశాఖాధికారి కె.వెంకటేశ్వర్లు ఆదివారం పర్యటించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను ఆయన కోరారు. ఆ గ్రామంలోని మహిళకు స్క్రబ్ టైంపాస్ లక్షణాలు ఉన్నాయోమోనని ఆమె రక్త నమూనాలు సేకరించి ఒంగోలు ల్యాబ్‌కు గతంలో పంపించారు. అటువంటి లక్షణాలు ఏమి లేవని జిల్లా వైద్యశాఖ అధికారి తెలిపారు. అనంతరం ముండ్లమూరులోని వైద్యశాలను ఆయన పరిశీలించారు. అందుబాటులో ఉండే ప్రజలకు ఏ సమస్యలు లేకుండా పనిచేయాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్ వెంకటేశ్వరరావు ఒంగోలు రిమ్స్ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమ కోసం సొసైటీ కృషి

### చీమకుర్తి విశాల సహకార సంఘ అధ్యక్షుడు పూనాటి వెంకట్రావు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సహకారంతో సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని చీమకుర్తి విశాల సహకార సంఘం అధ్యక్షుడు పూనాటి వెంకట్రావు పేర్కొన్నారు. తను పదవి చేపట్టి నాలుగు నెలల్లోనె సొసైటీ డైరెక్టర్లు క్రిష్టిపాటి బ్రహ్మారెడ్డి, యానం వెంకటేశ్వర్లు, సహకారంతో రైతుల సంక్షేమం కోసం సొసైటీ కృషి చేస్తుందన్నారు. రైతులకు 2 కోట్లరుపాయలు రుణాలు అందించామని, అలాగే ఎరువులు (యూరియా 120 టన్నులు, 20.20.0–13.50 టన్నులు, డి. ఏ. పి.,50 టన్నులు ) రైతులకు ఎటువంటి ఎరువులు కొరత లేకుండా సరఫరా చేయడం జరిగిందన్నారు. రాబోవు కాలంలో రైతులకు మ రిన్ని సేవలు చీమకుర్తి విశాల సహకార సంఘం ద్వారా అందిస్తామని సొసైటీ అధ్యక్షుడు పూనాటి వెంకట్రావు తెలిపారు.

## ఏలూరివారిపాలెంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుగణాభివ ృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి సౌజన్యంతో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం చీమకుర్తి మండలంలోని ఏలూరువారి పాలెం గ్రామంలో నిర్వహించడం జరిగింది. చూడు నీలవని పశువులకు,ఎదకు రాని పశువులకు, గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు, గురక వ్యాధి టీకాలు, పేడ పరీక్షలు, పాల, రాక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. స్థానిక డాక్టర్ మనురూపు ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్, పాడి రైతులు అలాగే వెటర్నరీ అసిస్టెంట్ చరణ్, పశు వైద్య సహాయకులు బి.రామకృష్ణ, షరీఫ్ ప్రసాద్, నరేంద్ర పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమ బోర్డును పున: ప్రారంభించాలి




దర్శి, మేజర్‌న్యూస్: భవనరంగ కార్మిక సంక్షేమబోర్డును పున: ప్రారంభించాలని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటశ్వర్లు అన్నారు. జిల్లా భవన నిర్మాణ కార్మికుల సమావేశం ఆదివారం దర్శి పట్టణంలోని గుజ్జుల సరళాదేవి భవనంలో జిల్లా అధ్యక్షుడు కల్లూరి చిన్న ఆంజనేయలు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 25లక్షల భవన నిర్మాణ రంగ కార్మికులు పనిచేస్తున్నారని, వారి శ్రమతో ఏర్పాటైన సంక్షేమ బోర్డును గత పాలకులు, ప్రస్తుత పాలకులు మూసివేయడం జరిగిందని, దాన్ని వెంటనే పున: ప్రారంభించి అందులో ఉన్న నిధులను కార్మిక సంక్షేమ అవసరాలకు ఉపయోగించాలని వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు సయ్యద్ హసిన్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను రక్షించుకునేందుకు కార్మికులందరూ ఒక తాటిపై నిలబడి ఉద్యమ బాట పట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి కోటేశ్వరరావు, జిల్లా ఏఐటియుసి నాయకులు పాలపర్తి మస్తాన్‌రావు, దర్శి నియోజకవర్గం భవన నిర్మాణ సంఘ నాయకుడు పుల్లారావు, స్థానిక ఎఐటియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో రైతుల సమస్యలపై అధ్యయనం



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్ర పురంలోని పిఆర్‌ఏ పద్ధతితో విద్యార్థులు గ్రామంలో పిఆర్‌ఏ పాల్గొనే గ్రామీణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ వ్యవసాయ పని పరిచయం కార్యక్రమంలో భాగం ఈ కార్యక్రమంలో కె.దినేష్, జె.దుర్గాప్రసాద్, బి.చైతన్య, జి.దుర్గాబాబు, వెంకట్, ఏ.దత్తాత్రేయ, యస్.మణికంఠ విద్యార్థులు పాల్గొన్నారు. కెఏవికె ఆధ్వర్యంలో రామచంద్రపురం గ్రామంలో రోజంతా వివిధ పిఆర్‌ఏ కార్యకలాపాలను నిర్వహించారు. సోషల్ మ్యాపింగ్, రిసోర్స్ మ్యాపింగ్, సీజనల్ క్యాలెండర్, ప్రాబ్లమ్ ర్యాంకింగ్ వంటి పిఆర్‌ఏ పద్ధతులను ఉపయోగించి గ్రామ వ్యవసాయ పరిస్థితులపై నిగూఢమైన సమాచారం సేకరించారు. కెఏవికె అధికారులు మాట్లాడుతూ పిఆర్‌ఏ పద్ధతితో విద్యార్థులకు వాస్తవ పరిస్థితులపై ప్రాయోగిక అవగాహన ఏర్పడుతుంది. భవిష్యత్తులో రైతులకు మంచి సూచనలు ఇవ్వగలిగే సామర్థ్యం పెరుగుతుంది అని తెలిపారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేకం విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో నెలకొల్పి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజనరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టును ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి కర్పూరహారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానం వారు దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓ శ్రీగిరిరాజ నరసింహాబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్, చావా సుబ్బయ్య, పలువురు ప్రముఖులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ వర్ధంతిలో పేదలకు అన్నదానం




చీరాల, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని, చీరాల పట్టణం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బట్టు పోతురాజు అన్నదానం కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు. 31వ వార్డు పరిధిలోని జాన్‌పేట అంబేడ్కర్ స్కూల్ వెనుక ఉన్న నందుల దొడ్డి ప్రాంతంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది. తోలుత అంబేడ్కర్ చిత్రపటానికి వైసీపీ నాయకులు బట్టు పోతురాజు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు బట్టు పోతురాజు ఈ కార్యక్రమాన్ని తన సొంత ఖర్చుతో మరియు ప్రజాసేవ దృక్పథంతో ఏర్పాటు చేశారు. అంబేడ్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, పేద ప్రజల ఆకలి తీర్చాలనే సంకల్పంతో ఈ అన్నదానాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. సాయంత్రం 7 గంటల నుండి ప్రారంభమైన ఈ అన్నదానంలో, నందుల దొడ్డి, జాన్‌పేట మరియు పరిసర ప్రాంతాల నుండి సుమారు 600 మందికి పైగా పేదలు, వృద్ధులకు అన్నదానం నిర్వహిం చారు. క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో ఈ కార్యక్ర మం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు బట్టు పోతురాజు మాట్లాడుతూ, చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు సూచనలతో పేదలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వ హించడం జరిగిందని అన్నారు. సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప దార్శనికుడు డాక్టర్ అంబేడ్కర్ అని, ఆయన ఆశయాలను గుర్తుచేసుకునే సేవా దినంగా భావించి ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయాలను జీవితంలో పాటిస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, మాజీ సీఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి స్ఫూర్తితో నిరంతరం ప్రజాసేవలో ఉంటామని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ కార్యకర్తలు, మహిళా నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చీరాల పట్టణ అధ్యక్షులు యతం మేరీబాబు, తేళ్ల రాంబాబు, మంద గిరీష్,కొప్పోలు సేవిరి,నూతలపాటి బుజ్జి, సోను, వసంతరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పలు విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి దాతల చేయూత అభినందనీయం



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: పాఠశాలకు అవసరమైన మౌళికవసతులు కల్పించడానికి దాతలు సహకరించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఎం.షరీఫ్ అన్నారు. మండలంలోని అంబవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు తాగునీరు నిల్వ ఉంచడానికి 10 స్టీల్ నీళ్ల డ్రమ్ములు,10 ప్లాస్టిక్ స్టూల్స్ గ్రామానికి చెందిన మాజీసర్పంచ్,భైరవకోన ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ గుంటిమడుగు వెంకటరామరాజు అందజేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలకు అవసరమైన వసతులు కల్పించి అదేవిధంగా విద్యాభివృద్ధికి చేయూతనిస్తూ ఉపాధ్యాయులను ప్రోత్సహించి ముందుకు రావడంపట్ల పాఠశాల తరపున దాత వెంకట రామరాజుకు ప్రత్యేక అభినందనలు తెలువుతున్నట్లు అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు కొండూరునారాయణరాజు, ముప్పాళ్ల శ్రీరాములు రాజు తదితరులు ఉన్నారు.

## వివాహవేడుకల్లో సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి



సిఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు షేక్ రసూల్ కుమార్తె వివాహం సందర్భంగా ఆది వారం బెంగుళూరు నగరంలో జరిగిన వివాహ వేడుకల్లో మండల సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, మండలానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పేర్నమిట్ట చెరువు కట్ట వద్ద ఒక వ్యక్తి ఆత్మహత్య



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట చెరువు కట్ట వద్ద కూచిపూడి గ్రామానికి చెందిన జి. పుల్లారెడ్డి (35) అనే వ్యక్తి ఆత్మహత్యకు గురయ్యాడు. తన మోటార్ సైకిల్‌పై ఈ ప్రాంతానికి చేరుకొని ఒక వైరుతో తాను చెట్టుకు కట్టుకొని ఆత్మహత్యకు గురైనట్టు తెలుస్తుంది. ఒంగోలు తాలూకా సమీస్పెక్టర్ హరిబాబు సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

# టార్గెట్ @ గ్లామర్ బైక్

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లాలో వరుసగా చోటు చేసుకున్న ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను బాపట్ల జిల్లా సిసిఎస్ పోలీసులు ఛేదించి దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలు ముఠాను చకచక్యంగా అరెస్టు చేశారు. ఆదివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ

బాపట్ల జిల్లాలో వరుసగా జరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగతనం కేసు సవాలుగా తీసుకొని, బాపట్ల సిసిఎస్ డిఎస్పీ పి. జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో సిసిఎస్ సిఐ ప్రేమయ్య, వారి సిబ్బంది, జిల్లా పోలీస్ యంత్రాంగంతో కలిపి రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయటం జరిగింది అన్నారు. వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, సీసీ కెమెరాల ఆధారంగా వరుస కేసులను చాకచక్యంగా ఛేదించి, దొంగతనాలకు పాల్పడుతున్న వారిని అరెస్ట్ చేశారు. దొంగిలించబడిన రూ. 21.2 లక్షల విలువగల 37 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. నిందితులు కగ్గ. సాంబశివరావు (32) పొత్తూరు గ్రామం, గుంటూరు మండలం,






గుంటూరు జిల్లా. దాసరి గోపిరాజు (32) జగనన్న కాలనీ, బుర్లవారిపాలెం, చీరాల మండలం. దాసరి దుర్గారావు (24) జగనన్న కాలనీ, బుర్లవారిపాలెం, చీరాల మండలం. సాంబశివరావు లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ చెడు వ్యసనాలు, విలాసాలకు అలవాటు పడటం వల్ల వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో, గత రెండు సంవత్సరాలుగా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నాడు. బాపట్ల, గుంటూరు, పల్నాడు, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లాల్లో వరుస దొంగతనాలు చేసినట్లు తేలింది. దొంగతనం చేసిన వాహనాలను ఇతర జిల్లాల్లో విక్రయించేవాడు. ఇతడి మీద గతంలో ఎటువంటి కేసులు లేవు. మొత్తం 33 బైకులను దొంగిలించినట్లు గుర్తించారు. బాపట్ల టౌన్ పోలీసులు ఆదివారం ఉదయం అరెస్ట్ చేశారు. దాసరి గోపిరాజు, దాసరి దుర్గా రావు ఇద్దరూ అన్నదమ్ములు. చీరాల పరిసరాల్లో చీపురులు అమ్ముతూ జీవనం సాగిస్తారు. సంపాదన సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గత 6 నెలలుగా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నారు. చీరాల 1 టౌన్, అద్దంకి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 4 ద్విచక్ర వాహనాలను దొంగిలించారు. చీరాల 1 టౌన్ పోలీసులు వారిని ఆదివారం ఉదయం అరెస్ట్ చేశారు. గడిచిన వారం రోజుల్లో జిల్లా పోలీస్ యంత్రాంగం రూ. 40 లక్షల విలువ గల 60 బైకులను రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనాలకు సేఫ్టీ లాక్‌లు, జిపిఎస్ పరికరాలు అమర్చుకోవాలని తెలిపారు. లక్షల రూపాయలు ఖర్చుచేసి వాహనాలను కొనుగోలు చేసేవారు, వాహనాలు దొంగతనాలకు గురికాకుండా ఉండేందుకు సేఫ్టీ లాక్ లు, జిపిఎస్ ఏర్పాటు చేసుకోవడంలో నిర్లక్ష్యం వహించవద్దని ప్రజలకు ఎస్పీ తెలిపారు.




## రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో పరుగు పోటీలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని రామకృష్ణ, సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం వివేకానంద రన్ పేరుతో పరుగుపోటీలు జరిగాయి. ఇందులో 4 స్థాయిలలో 13 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల స్త్రీపురుషులు 250 మంది పాల్గొన్నారు. శ్రీ రామకృష్ణ, కాలిఫోర్నియా, యుఎస్ఏ, ముఖ్య అతిథిగా పాల్గొని పరుగుపోటీలకు జెండా ఊపి ప్రారంభించారు. జరిగిన బహిరంగసభలో బహుమతి ప్రదానం చేశారు. ఈ పోటీలలో సుమారు 60 బహుమతులు, సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ అందరూ శారీరక బలాన్ని పెంపొందించుకోవాలనీ, భగవద్గీత చెప్పిన సందేశం అదేననీ, అందరూ గీత చదివి అర్థం చేసుకోవాలనీ చెప్పారు. సమితి సభ్యులు, వాలంటీర్లు సుమారు 100 మందికి పైగా పాల్గొని ఏర్పాట్లు చేశారనీ, సమితి కార్యక్రమాలలో బాపట్ల పౌరులు పాల్గొనవల సిందిగా సమితి కార్యదర్శి నటరాజన్ అర్థించారు.



## లక్కీడ్రా విజేతలకు బహుమతుల పంపిణీ

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని పుట్ట వారి పాలెం అడ్డు రోడ్డు నందు రియాలిటీ రియల్ ఎస్టేట్ వారు నిర్వహించిన లక్కీ డ్రాలో విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పుట్ట వారి పాలెం సర్పంచ్ సన్నె బోయిన గురు యాదవ్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు మొదటి బహుమతిగా 2:30 సెంట్లు స్థలాన్ని ఇతర బహు మతులుగా ఫ్రిడ్జ్ సోఫా సెట్లు సైకిలు డ్రెస్సింగ్ టేబుల్ ను అందజేశారు ఈ కార్యక్రమంలో కామేపల్లి సర్పంచ్ గుం డపనేని సురేష్ సంతమాగులూరు సర్పంచ్ పుచ్చకా యల నాగేశ్వరరావు దుద్యాల గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాలలో విద్యనభ్యసించిన 1975-79 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తాము కళా శాలలో చదువుకొని 50 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భాన్ని పురస్కరించుకొని కళా శాలలో పూర్వ విద్యార్థి సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2025 వ సంవత్సరాన్ని తమ స్వర్ణోత్సవ సంవత్సరంగా ఉత్సాహభరితంగా నిర్వహించారు. సుదీర్ఘమైన కాలం తరువాత కలుసుకున్న ఉద్వేగంతో ఆనాటి మధుర జ్ఞాప కాలను నెమరువేసుకున్నారు. ఒకరి అనుభవా లను మరొకరితో ఎటువంటి అరమ రికలు లేకుండా పంచుకున్నారు. మొత్తం 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్న ఈ పున: కలయి కలో నలుగురు మహిళా విద్యార్థినులు కూడా ఉండటం విశేషం. ఇక్కడ విద్యానంతరం వైద్య విద్యనభ్యసించి వైద్య వృత్తి చేపట్టిన నలుగురు ఎం.బి.బి.యస్. డాక్టర్లు, అఖిల భారత సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో కృతార్థులై ఐ.ఎఫ్.ఎస్.కు ఎంపికైన నలుగురు అధికా రులు, బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్లు, వివిధ రంగాల్లో నిష్ణాతులై తమ పదవులకు వన్నె చేకూ ర్చి, తమ కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిన ఉన్నత విద్యావంతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో వివిధ హొదాలలో ఉద్యోగ బాధ్యతలను నిర్వహించి ఉద్యోగ విరామం పొందిన వీరు సంఘటితమై తమకు విద్య నేర్పిన 12 మంది గురువులకు వేద పండితుల వేదాశీస్సులతో పట్టు వస్త్రాలను బహూకరించి ఘన సన్మానం చేసి గురుభక్తిని చాటుకున్నట్లు ఈ బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థి సంఘం నాయకులు జె.ధర్మారావు, పి.రాజశేఖర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా.పి.ప్రసూన రాణి, ఇతర బోధనా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే డు అకాడమీ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరులోని ప్రముఖ కరాటే డు అకాడమీలో ఈరోజు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఘనంగా నిర్వహించారు. మాస్టర్ సుబ్రహ్మణ్యం మార్గదర్శకత్వంలో మొత్తం 45 మంది విద్యార్థులు వివిధ స్థాయిల బెల్ట్ పరీక్షల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన విజేతలకు బెల్టులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే గురువు సిద్ధార్థ డు కరాటే అకాడమీ వ్యవస్థాపకులు నల్లారి మోహన్‌రావు ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. క్రమశిక్షణ, ధైర్యం, శారీరక నైపుణ్యం కరాటే ద్వారా అభివృద్ధి చెందుతుందని, మరింత కృషితో జాతీయ స్థాయిలో అవకాశాలు పొందాలని గురువులు విద్యార్థులకు సూచించారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులు అందరికీ రంగ సాయి ఫిజియోథెరపీ డాక్టర్ పసుపులేటి విజయ్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, అకాడమీ సభ్యులు పాల్గొన్నారు.



## ఆశ్రమానికి ఆర్యవైశ్య మహిళా సంఘం వితరణ

రేపల్లె మేజర్‌న్యూస్: పేదవారికి సాయం చేయడంలో ఉన్న ఆనందం ఊహించలేనిదని శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు గౌరీ రామకుమారి అన్నారు. ఆదివారం నిజాంపట్నం రోడ్డు లో ఉన్న దయానంద బాలికల ఆశ్రమానికి ఆర్యవైశ్య మహిళా సంఘం నుండి నెల రోజులు ఉదయం టిఫిన్ కి, ఒక గాలి పంకా అందచేశారు. ఈ సందర్భంగా గౌరీ రామకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కుటుంబాలను చేసుకుంటున్న వేడుకలు పండుగ సమయాలలో కూడా వారికి తోచిన సహాయ సహకారాలు అందించడం ద్వారా ఎందరికో స్ఫూర్తిని



కల్పించవచ్చు అన్నారు. వారు కూడా మన కుటుంబ సభ్యులుగా బావించి వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు ఆకుల సత్యవతి, సెక్రటరీ కార్మూరి నాగలీల, ట్రెజరర్ మల్లేశ్వరి, పెడతాటి విజయ. పువ్వాడ సుందరి తదితరులు పాల్గొన్నారు.




## కురాన్ కంఠస్థ పోటీలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: యునైటెడ్ ఫోరం ఫర్ ఖురానిక్ స్టడీస్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఆదివారం గిద్దలూరులోని షాదిఖాన నందు సున్నా నుండి 12 సంవత్సరముల లోపు బాల బాలికలకు ఖ్నురాన్ కంఠస్థ పోటీల ప్రీ క్వార్టర్ ఫైనల్ పోటీలను నిర్వహించారు. సుమారు 75 మంది బాల బాలికలు కంఠస్థం చేయబడిన ఖురాన్ ఆయతులను, వాటి అనువాదాన్ని పఠించడం జరిగినది. ఇందులో నుంచి ప్రతిభ కనబర్చిన ఐదు మంది విజేతలను ఎంపిక చేసి వీరిని రాష్ట్రస్థాయి క్వార్టర్ ఫైనల్ కొరకు మార్కాపురం పంపడం జరుగుతుంది. సెమీఫైనల్ నెల్లూరులో, ఫైనల్ విజయవాడలో జరుగుతాయన్నారు. ఫైనల్ విజేతలకు ప్రథమ బహుమతి రూ.20 వేలు, రెండో బహుమతి రూ.15వేలు, మూడో బహుమతి రూ.10వే లు, మరిన్ని కన్సోలేషన్ బహుమతులు అందజేయబడతాయి. జరిగిన పోటీలో పాల్గొన్న బాల బాలికలకు సర్టిఫికెట్‌తో పాటు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ ఉప సర్పంచ్ అబ్దుల్ రకీబ్, అక్బర్ అలీ, అప్సర్ భాష, దాదా పీరా, కాంట్రాక్టర్ ఖాదర్ వలీ, సయ్యద్, జమాతే ఇస్లామీ హింద్ గిద్దలూరు శాఖ అధ్యక్షులు మహమ్మద్ ఫాజిల్ తదితరులు పాల్గొని విజేతలను అభినందించి, బహుమతి ప్రదానం చేశారు.

## బాపట్లలో హ్యాపీ సండే




బాపట్ల, మేజర్ న్యూస్: బాపట్ల పుర పాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణం లోని రథం బజార్ బావున్నారాయన స్వామి గుడి ముందు ఏర్పాటు చేసిన హ్యాపీ సండే కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కార్యక్రమములో విద్యార్థినీ విద్యార్థులు చేసిన న ృత్య ప్రదర్శన గానాలహరి వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో అలరించాయి. కార్యక్రమానికి పురపాలక సంఘ కమిషనర్ రఘునందన్ రెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, ఆంధ్రయ్య, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# ప్రజా నాయకుడు గొట్టిపాటి నరసయ్య

## నరసయ్య ఆశయ సాధనకు కృషి
## ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్ ప్రజాసేవకు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి నరసయ్య అంకితమయ్యారని మార్టూరు నియోజకవర్గంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేసి ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారని నరసయ్య కుమార్తె దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. తన తండ్రి గొట్టిపాటి నరసయ్య వర్ధంతిని పురస్కరించుకొని స్వగ్రామమైన యద్దనపూడిలో ఆదివారం నరసయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రాజకీయాలంటే ప్రజాసేవ ప్రజల కోసం పనిచేయాలని మా గొట్టిపాటి కుటుంబంలోని పెద్దలు మా తాత హనుమంతరావు, మా నాన్న నరసయ్య మాకు నేర్పారని వారి స్ఫూర్తితో ముందుకు వెళుతున్నానని వివరించారు. రాజకీయాల్లో నిరంతరం ప్రజల కోసం పని చేయాలన్న మా పెద్దల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే నా లక్ష్యమని, అందుకే దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం ప్రజలందరికీ అందాలన్న లక్ష్యంతో ప్రతి నిత్యం పని చేస్తున్నానని వివరించారు. ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీలో మా కుటుంబం రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ప్రకాశం జిల్లా అభివృద్ధిలో ఆనాటి నుండి నేటి వరకు ఒక ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు. ఆనాడు మంత్రి హనుమంతరావు, మా నాన్న శాసనసభ్యులు నరసయ్య అనేక పథకాలను ప్రజలకు అందించేదుకు కృషి చేశారని వివరించారు. అదే స్ఫూర్తితో నేడు మా బాబాయ్ విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ నేను దర్శిలో ప్రజల కోసం పనిచేస్తూ, ప్రజల అభివృద్ధి కోసం సేవకురాలుగా పని చేస్తున్నానని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందించేందుకు నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పని చేస్తానని డాక్టర్ లక్ష్మి హామీ ఇచ్చారు.

# శ్రీశైలం మల్లన్న బంగారు రథోత్సవంలో దేవకి

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివునికి విశేష పూజలు శ్రీశైలం, శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం రోజు ఆదివారం ఆలయ ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీశైలం శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారికి ఆలయ వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు. వేకువజామున స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, అన్నాభిషేకం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ విశేష పూజల్లో శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్‌లు, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, ఏవి రమణ, వేమిరెడ్డి కోటారెడ్డి పాల్గొన్నారు. అభిషేకం అనంతరం స్వర్ణ రథంపై శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారిని మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవకి మాట్లాడుతూ శివుని జన్మ నక్షత్రమైన ప్రతి నెలా వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వర్ణ రథంపై ఊరేగిస్తారని అన్నారు. మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం శివునికి ఎంతో ప్రీతిపాత్రమైనదని అందువలన ఈ రోజున నాగ సాధువులు కూడా పాల్గొన్నారని దేవకి తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.



# పండగలా ఎరిక్షన్‌బాబు జన్మదిన వేడుకలు

## గజమాల, పూలవర్షంతో స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: యర్రగొండ పాలెం ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు జన్మదిన వేడుకలు ఆదివారం ఉదయం నుంచే పండుగ సంబరాలను తలపించింది. పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు, నాయకులు శనగ నారాయణరెడ్డి, పయ్యావుల ప్రసాద్, బోగోలు వెంకటసుబ్బారెడ్డి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భం కార్యమానికే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎరిక్షన్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలు, టిడిపి శ్రేణులు, అభిమానులు వేలాదిగా హాజరై వేడుకలను మరింత వైభవంగా మార్చారు. ఎరిక్షన్‌బాబు చేరుకున్న వెంటనే ఆర్‌అండ్‌బి బంగ్లా నుంచి పార్టీ కార్యాలయం వరకు నినాదాలతో మార్మోగింది. కోలాహలంతో నిండిన వేదికపై ఆయన కేక్ కట్ చేయగా హర్షధ్వానాలు ఆగలేదు. స్థానిక నేతలు, ప్రజలతో అనుబంధం, సమస్యలపై విడమరచి మాట్లాడే తీరు, సేవాభావం గురించి ప్రస్తావిస్తూ అభినందనలు తెలిపారు. అభిమాన సంఘాలు నిర్వహించిన ర్యాలీలు, సంక్షేమ కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్నదానం, విద్యార్థులకు నోట్‌బుక్లు పంపిణీ, రోగులకు పండ్లు వంటి సేవా కార్యక్రమాలతో సామాజిక సేవకు వేదికగా మారింది. జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చిన వచ్చిన వేలాది మంది నాయకులు కార్యకర్తలకు ఎరిక్షన్ బాబు అభిమానులకు యర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగలరెడ్డి, పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి భోజనం ఏర్పాట్లు పర్యవేక్షించారు. మండల నాయకులు ఎంపిపి కందుల వెంకటయ్య, కాకర్ల కోటయ్య, గజ్వల్లీ భాస్కరరావు, తోట మహేష్ నాయుడు, వెంకట కోటయ్య, ఎంపిటిసిలు మేడికొండ రాధాక్రిష్ణ, పెద్దిటి వెంగయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కేశనపల్లి బక్కయ్య, పుల్లలచెరువు పట్టణ అధ్యక్షుడు మేడికొండ అనిల్ శుభాకాంక్షలు తెలియజేశారు.








# మార్కాపురం జిల్లా ఏర్పాటుతో వెలుగులు

**మొదటి పేజీ తరువాయి** 10 లక్షలు పలుకుతుందని, ఆ కాలనీ అభివృద్ధికి పెద్దపీట వేస్తామన్నారు. పేదల కోసం అహర్నిశలు శ్రమించే తనను ఆశీర్వదించాలని కోరారు. ఆస్తులు కూడా పెట్టుకోవడం కోసం రాజకీయాల్లోకి రాలేదని, పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు మాత్రమే తాను రావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని రంగాల్లో చంద్రన్న మార్కాపురం జిల్లా అభివృద్ధి జరుగుతుందన్నారు. జిల్లా ఏర్పాటు ద్వారానే ఈరోజు భూములకు విపరీతమైన ధరలు వచ్చాయన్నారు, ఇది కూటమి ప్రభుత్వం వల్ల సాధ్యమైంది కాదా అని ప్రశ్నించారు. పేదల జీవితాలకు వెలుగు నింపడమే తమ ధ్యేయమని, ప్రజా సంక్షేమం కోసమే నిరంతరం పనిచేస్తామన్నారు. నాణ్యమైన వైద్యం పేదలకు అందించాలన్న సంకల్పంతో జిల్లా వైద్యశాలను తీసుకురావడం జరిగిందన్నారు. పేదల కోసం తపించే తనకు పేదల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా ఏర్పాటు ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు రావడం జరుగుతుందని ప్రజా పాలన కూడా మీ ముందుకు వస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా నిలవాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి పూల వర్షంతో మహిళలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైసింగ్ డేలో ప్రతిభ చాటిన శ్యాంబాబు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ఉప్పుగుండూరు గ్రామపంచాయతీకి చెందిన కొలకలూరి శ్యాంబాబు ఒంగోలులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం జరిగిన 63వ హోంగార్డ్స్ రైసింగ్ డేలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో లాంగ్ జంప్‌లో మొదటి స్థానంలో విజయం సాధించాడు. అలాగే వాలీబాల్ క్రీడల్లో కూడా తనదైనశైలిలో ప్రతిభ కనబరిచినా శ్యాంబాబును ఎస్పీ అభినందించి మెమెంటో అందజేశారు. రాబోవు రోజుల్లో జరగబోయే క్రీడల్లో కూడా మంచి ప్రతిభను కనపరిచి పోలీస్ శాఖ మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.



# గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: స్థానిక సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథ పాలకులు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 15 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## శివ ఫౌండేషన్ అనాథ శరణాలయంలో శిరీష 27వ జయంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శివ ఫౌండేషన్ అనాథ శరణాలయంలో మేకపాటి శిరీష 27వ జయంతి వేడుకలు ఆదివారం ఒంగోలు సంతపేటలోని శివ ఫౌండేషన్ శరణాలయంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో శిరీష భర్త మహేంద్ర నాథ్ మాట్లాడుతూ శిరీష ఇటీవల గ్యాస్ ఫైర్ ఆక్సిడెంట్‌లో గత నాలుగు నెలల క్రితం చనిపోయినది. ఆమె జ్ఞాపకార్థం ఈనెల 27వ తేదీన జయంతి వేడుకలు జరిపినాము. అలాగనే ప్రతి సంవత్సరం శిరీష జయంతి వేడుకలు మరియు వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుతాము. ఆమె జ్ఞాపకార్థం కోసం కొన్ని సేవా కార్యక్రమంలో శిరీష పేరు మీద చేయదలచినాము. ఈ కార్యక్రమంలో శిరీష అత్త మామలు అయినా పద్మావతి, మాల్యాద్రిలు శిరీష చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు పాల్గొన్నారు. అనంతరం పేదలకి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## మార్కాపురంను జిల్లా చేయడం హర్షణీయం



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: వెనుకపడ్డ ప్రాంతమైన మార్కాపురంను జిల్లా చేయడం హర్షణీయమని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. మార్కాపురంను జిల్లాగా ప్రకటించడం పట్ల ఆదివారం మండలంలోని చింతగుంట గ్రామంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలు తమ మాటకు కట్టుబడి మార్కాపురంను జిల్లా చేశారన్నారు. దీంతో వెనుకబడ్డ మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలోమండల కన్వీనర్ మోరబోయిన బాబురావు, వెలుగొండ క్షేత్ర మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, టిడిపి నాయకులు ముప్పా కాటమరాజు, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతయ్య, ఏడుకొండలు, శ్రీను, పాపయ్య, గురవయ్య, పెద్ద నారాయణ, మహేష్ పాల్గొన్నారు.

## భూమిరెడ్డి దంపతులకు సత్కారం



సిఎస్ పురం,మేజర్ న్యూస్: ఆదివారం బెంగుళూరు నగరంలోని ఎలహంక ప్రాంతంలో జరిగిన రెడ్డిసంఘం ఆత్మీయ సమావేశంలో మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రెడ్డిసంఘం సంక్షేమానికి అభివృద్ధికి విశేషకృషి చేస్తున్న భూమిరెడ్డి దంపతులకు ప్రత్యేక అభినందనలు తెలువుతున్నట్లు అన్నారు. ఈసందర్భంగా భూమిరెడ్డి దంపతులకు మెమోంటో అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీశైలం దైవ దర్శనం కోసం వెళుతున్న వినుకొండకు చెందిన ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో బ్యాగ్ ను మరిచిపోయారు. ఈ మేరకు దోర్నాల పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహించి బ్యాగ్ ను గుర్తించారు. అనంతరం దోర్నాల ఎస్సై మహేష్ బాధితులకు పోలీస్ స్టేషన్ నందు బ్యాగ్ అందజేశారు. ఈ మేరకు వారు ఎస్సై వి.మహేష్, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# హిందూత్వ ముసుగులో బిజెపి ఫాసిస్ట్ విధానాలు

### సిపిఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులు ప్రారంభంలో శ్రీనివాసరావు




ఒంగోలు, మేజర్‌న్యూస్: బిజెపి ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా లౌకిక, ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఒంగోలు సుందరయ్య భవన్‌లో సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందుత్వ ముసుగులో బిజెపి ఫాసిస్ట్ విధానాలను అమలు చేస్తూ దేశాన్ని ప్రమాదకర దిశగా నడుపుతున్నదని, ఈ విధానాలపై వామపక్ష శక్తులను కూడగట్టి ఎదుర్కోవలసిన అవసరం ఉందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశాన్ని ప్రమాదకర దిశగా నడుపుతున్నదని తీవ్రంగా విమర్శించారు. మతాన్ని రాజకీయాలకు ముడిపెట్టి హిందుత్వ ముసుగులో ప్రజలను విభజించే ప్రయత్నం జరుగుతోందని, దీని ఫలితంగా దేశ లౌకిక శక్తులన్నీ ప్రమాదంలో పడుతున్నాయని ఆయన హెచ్చరించారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడమే బిజెపి పాలన లక్ష్యమైపోయిందని, రాజ్యాంగ సూత్రాలను అమలు చేయకుండా రాజ్యాంగ విధ్వంసానికి కూడా వెనుకాడటం లేదని శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. నిరుద్యోగం అసమానతలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఇక చైనా వంటి సోషలిస్టు దేశాలు సంక్షోభాలకు లోనవకుండా భారీ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రపంచానికి ప్రత్యామ్నాయ ఆర్థిక మార్గాన్ని చూపుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు, కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం రమేష్, డి. సోమయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, పట్టణ, మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు తరగతులలో పాల్గొన్నారు.

## ఎంటెక్ యువతి ఆత్మహత్య

### నయవంచక ప్రేమికుడితో పాటు కుటుంబీకులను అరెస్టు చేయాలి

### దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: అంటరాని ప్రేమకు కులం కాటుకు గురై స్థానిక కబాడీపాలెంకు చెందిన మైరాల నలిని అనే ఎంటెక్ యుతి ఆదివారం ఉదయం బలవనం మరణంబలవనం మరణం చెందింది. మైరాల నలిని ఎంటెక్ చదివి ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూ ఉంది. ఈ క్రమంలో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన సింగూరి శ్రీనివాస్ స్థానిక మహేంద్రనగర్‌కు చెందిన యువకుడు ఈమెతో చాటింగ్ చేశారు. క్రమేపి ఆమె ఫోన్‌కి కూడా స్పందించడం ఆపేశాడు. ఇక లాభం లేదని నలిని నేరుగా మహేంద్ర నగర్‌లోని శ్రీనివాస్ ఇంటికి వెళ్ళింది. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మాలధారణలో ఉన్నామని నువ్వు మా ఇంట్లోకి రాకూడదని నలినేని గెంటేసి అవమానించారు. దీంతో నలినీ తాను మోసపోయానని గ్రహించింది. ఆదివారం వేకువజామున తన ఇంట్లోనే రూమ్లో చీరతో ఉరివేసుకుని బలవన్మరణం చెందింది. తన చావుకు సింగోతు శ్రీనివాసరావు అతని కుటుంబ సభ్యులు కారణమంటూ రెండు పేజీల సూసైడ్ నోట్‌ను స్పష్టంగా శ్రీనివాస్ కులం పేరుతో చేసిన మోసం గురించి స్పష్టంగా సూసైడ్ లెటర్ నల్లిని పేర్కొంది. పోలీస్ కేసు పెట్టిన తనను ఎవరు ఏమి చేయలేరంటూ తనను బెదిరించినట్లు కూడా సూసైడ్ నోట్లో పేర్కొంది. నలిని బలవన్మరణం గురించి స్థానిక కబాడీపాలెంవాసులు దళిత నేత నీలం నాగేంద్రరావును ఆశ్రయించారు. సంఘటన స్థలానికి వెళ్లి నలిని మృతదేహంతో పాటు నలిని రాసిన సూసైడ్ లెటర్‌ను నాగేంద్రరావు పరిశీలించారు. ఒంగోలు టూ టౌన్ సిఐ డ్యూటీ పని మీద గుంటూరు వెళ్ళగా ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు నలిని మృతదేహం వద్దకు వచ్చి నీలం నాగేంద్ర సమక్షంలో కుటుంబ సభ్యులను విచారించి. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు.

## మిట్టపాలెం పల్లెనిద్రలో ఎస్ఐ



హనుమంతుని పాడు మేజర్ న్యూస్ మండల పరిధిలోని మిట్టపాలెం గ్రామంలో శనివారము పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించిన హనుమంతుని పాడు ఎస్ ఐ కే మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శివారులో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు గ్రామాల్లో సైబర్ నేరాల పై అందరూ అవగాహన కలిగి ఉండాలని ఆన్లైన్ మోసాలు ఎక్కువ జరుగుతున్నాయని సెల్ఫోన్ ద్వారా బెట్టింగులు లాంటివి పెట్టి నష్టపోకుండా ఉండాలని తెలియజేశారు అలాగే గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తుంటే పోలీసు సిబ్బందికి తగిన సమాచారం అందించాలని అన్నారు ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయటం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయటం వలన మిగతా వాహనదారులకు ఎక్కువ నష్టాలు జరుగుతున్నాయని హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని అన్నారు గ్రామాల్లో గ్రూపు తగాదాలు లేకుండా బాధ్యతగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: స్థానిక సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథ పాలకులు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 15 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## నారకొండలో భక్తుల పూజలు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారికొత్తపల్లె గ్రామానికి సమీపంలోని నారాయణస్వామి తపస్సు చేసిన నారకొండ ధ్యాననారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం విశేష అలంకరణలు చేసి పూజలను అర్చకులు రోశిరెడ్డి నిర్వహించారు. ఈసందర్భంగా మిట్టపాలెం నారాయణస్వామి దేవ స్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ దంపతులు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఇండ్ల వెంకటసత్యం పలువురు భక్తులు పాల్గొని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం నిర్వాహకులు పాశంపెద్దక్క,తోటరామయ్య,పులిరామిరెడ్డి ఆధ్వర్యంలో దాతల సహకారంతో నైవేద్యం భోజన వితరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి



సిఎస్.పురం, మేజర్ న్యూస్: మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు షేక్‌రసూల్ కుమార్తె వివాహం సందర్భంగా ఆది వారం బెంగుళూరు నగరంలో జరిగిన వివాహ వేడుకల్లో మండల సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, మండలానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.